# తెలవారింది తెలివొచ్చింది



రచన :

అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు

M.Tech



## ముందుమాట

మనిషి గురించి నిజంగా మనిషికేమీ తెలియదనే చెప్పాలి. ఒక్కరోజు తిండిలేకపోతే ఆగలేడు కానీ తప్పనిసరైతే ఒకనెల కూడా ఉండగలడు. చిన్న కర్రను విరవలేడు. కానీ సాధన ఏకాగ్రతలతో ఒకదానిపై ఒకటి పేర్చిన ఇటుకలను పగుల కొట్టగలడు. చంద్రునిపైకెళ్ళి రాగలడు. అంతుతేలని వ్యాధులను తగ్గించగలడు. ఈ శక్తి అతనిలో నిద్రాణమయివుంది. ఆ శక్తే దైవశక్తి. అది ప్రేరేపించినపుడు మనిషి తను ఊహించను



కూడా లేని అద్భుతాలు చేయగలడు. నాలో ఆ శక్తి తెలతెలవారుతుండగా మేల్కొంటుంది. అప్పుడు వచ్చే ఆ ఆవేశంలో నేను వ్రాసే కొన్ని మాటలకి నాకు అర్థం కూడా తెలియదు. కానీ నిఘంటువు చూస్తె అర్థం సరిగానే వుంటుంది. దీనికి నేను ఇవ్వగలిగిన ఒకే ఒక సమాధానం గత జన్మనుంచి వచ్చిన జ్ఞానం.

అయితే నా అదృష్టం కొద్ది ఆశక్తిని నేను దైవారాధనకే వాడుతున్నాను. ఇట్లా నేను తెల్లవారువేళ ఎన్నో పద్యాలు వ్రాశాను. తెల్లవారి 4 గంటలకి వచ్చిన ఆలోచన కనబడ్డ



కాగితంముక్కపై వ్రాసి తర్వాత పద్యం పూర్తి చేసిన సందర్భాలు చాలా వున్నాయి.

అట్లా వెలువడిన చంపకమాల, ఉత్పలమాల (పద్యాలు) కూర్చి ఒకచోట పేర్చాను. అందుకే దీంట్లో నా ఘనత ఏమీలేదు. ఈ పద్యాలనే హారాలుగా ఆ సర్వాంతర్యామికే అర్పిస్తాను.

ఆ స్వామికి నా భక్తిపూర్వక సుమమాల

# ప్రార్థన

ఉ॥ శ్రీతన గుండెలో కలుగు శ్రీధరుడప్పుడు
చేసిపోలె, ఓ

స్త్రీ తన అర్ధభాగమయి చిందులు వేసెను
శంకరుండు, తాన్

మా తలవ్రాత రాయుచునె మాత సరస్వతి
నీడ బ్రహ్మయౌ

నే తెలవారుచున్నపుడు నిందలు చేస్తిని
తప్పుగాయరే



మ॥ ఘనుడా కృష్ణుడ నమ్మితిన్ కనుము నన్
కాదన్న దారేదయా

వినగన్ వింతయె జారులన్ కరుణతో
వీక్షించి మన్నింతువే

నను నీవేలవు పూర్వజన్మ కృతముల్
నాకేల ఆచింత నా

మనమున్ అర్పణ చేసి కొల్తు వినవే
మాగోల నీవీయెడన్



శా॥ అబ్బో యంటిరి ఇంజనీరు చదువన్
ఆరోజు నీపుణ్యమే

తబ్బిబ్బైతిని వందమంది కొలువన్
ధన్యుండనన్వీగితిన్

“డబ్బ్యాల్జేసియు” ఇంస్ట్రుమెంట్లు అనగా
“డబ్బ్యాయె” వద్దన్ననూ

అబ్బే! ఛీ! అని ఏవగింతు ‘హితులన్’
ఆ పిల్పుకై వేచెదన్



# తెలవారింది తెలివొచ్చింది

ఉ॥ శ్రీతనగూటియందు తనె చిక్కడి
వెల్వడకుండునట్టిదౌ

రీతిని మానవుండు తనరెక్కల కష్టము
మీద నొంటిగా

నాతిని బిడ్డలన్ మురిసి నాణ్యత
సాకును వింతకాదు ఆ

భ్రాంతిని వీడి నీపదము పట్టెడి
దెన్నడు నందనందనా!

ఉ॥ స్వార్థము ఉండరాదనిన సాధ్యమె ఎట్లగు
మానవాళికిన్

స్వార్థము లేక అన్యులను పాదమునొప్పని
తన్నరయ్య ఏ

స్వార్థము లేక నిన్నెపుడు సాగిల పాటున
మొక్కరయ్య ఈ

వ్యర్థపు మాటలేల ఇక పాదము బట్టెద
గావు మీశ్వరా!



ఉ॥ చర్మము వీడుచున్ తమరి జన్మల
శ్రేణిని తేలుటెక్కడో

మర్మము దానినేర్వగను మాకవునా
ప్రభు! వీలుకాదు, మా

ధర్మము రక్షచేయ భువి తప్పక
వచ్చెదనంచు చెప్పి, ఆ

కర్మల భాగ్యమందవలె కాటికి
జేరియు గట్టునంటివే



ఉ॥ పాపము చేయగా ధరణి పాదము
బెట్టును మానవాళి ఆ

పాపము చేయుచున్ బ్రతుకు బాధల
బెట్టును బాధ చెందు ఆ

పాపము మానరా అనెడి మాన్యుల
మాటలు గేలి చేయునా

పాపము చేయలేని దశ వచ్చిన
నైనను స్వామి, మ్రొక్కరే



చం॥ అలుకలు ఏలనాపయిన అంబజనాభ!
మదీయ ప్రార్థనన్

తలపునదాల్చిగావుమయ దాపరికంబులు
ఏల చెప్పెదన్

వలవల ఏడ్చు పందనయ బాయదు
బింకము మేకపోతులా

చెలిమితొ నన్ను చేకొనుము, చెప్పను
కాదని ఏరికౌనయా?

ఉ॥ ఆలికి కాన్పు కానపుడు అందరు చేతులు
జోడ్చువారె మీ
బాలలు వ్యాధి మూల్గునెద బావురుమంచదె
చేతురీ భువిన్
కూలికి పోయినన్ ధనము కూడక జీవన
ఇచ్చుపోయినన్
జాలిగ వేడు వారలకు శక్తిని యిచ్చునదీవె
ఓ ప్రభూ!

13

ఉ॥ రోటిన పెట్టుచున్ తలను రోకటి
పోటుకు భీతిచెందగా
నేటికి? వెర్రికాదె మనమెవ్వరి కోసము
పుట్టలేదు, ఏ
నాటికి, నమ్ముడిద్ది విని నా వచనంబుల
నేటికైన, యా
కాటికి చింతమాని హరి గాథపు
నమ్మిక చేరి కొల్వుడీ

14

చం॥ ఉదకము తెచ్చి మానవులు ఉంచిన
పాత్రకు తగ్గరూపుతా
నొదవును వింత కాదు ఘనతొప్పును
దైవము ఊహయట్లు మీ
రిదిగమనించి ఆ ప్రభుకు ఈ విధి
పెండ్లని భార్య బాధలన్
తుదకిటు పెట్టి నీచులకు తోడగు
కామము గట్ట పాడియా?

15

చం॥ వదలక పట్టినీ పదము బాధలకోర్చెను
రామదాసుతా
కదలక నమ్మినీ ఘనత కాంచెను మోక్షము
సక్కుబాయియున్
కుదురుగ పాడి కీర్తనలు కోరెను నీదయ
త్యాగరాజు నే
నిదివిని మొండిగా శరణమిమ్మని వేడెద
బెంగ వీడుచున్

16

ఉ॥ ఎవ్వడు త్రిప్పునీ భువిని ఎవ్వని ఆజ్ఞచె
రేబవళ్ళవౌ
ఎవ్వడు సూక్ష్మ జీవులకు ఏనుగు మించిన
వాటి తండ్రియౌ
ఎవ్వడు ఊహమాత్రమునె ఇంతటి
విశ్వము బూది చేయునో
ఎవ్వడు ఆది అన్నిటికి ఏలిక వానికి
వందనంబిదే

**17**

ఉ॥ జీవన యాత్ర పోల్చనగు చేసెడి 'రైలు'
ప్రయాణమట్లుగా
'పోవుట' ఆగుదాక తను పూర్తిగ నమ్మును
నాదువారలం
చావల వారితో తినును ఆడును పాడున
బాధ పంచు తా
నీవిధి కాని 'వూరు' గని ఎల్లర వీడును
చేతులూపుచున్

**18**

ఉ॥ దుష్టుల ద్రుంపనై ఘనతతోయెజనాభ
యుగాల పుట్టి మా
కష్టము దీర్చువాడనుచు కల్లలు చెప్పిరి
ఏమొ స్వామి నీ
ఇష్టము కాదనోడెవడు ఇక్కడ రావయ
తాళలేను ఏ
నష్టము రాదు నాపలుకు నమ్మవె గైకొను
నన్ను ముందుగా

**19**

ఉ॥ ఆకలి బెట్టి జీవులకు నాపగ అన్నము
నిచ్చినావు మా
పీకలు ఎండు దాహమది బెట్టియు
దీర్పగ నీరమిస్తివే
జేకొన జేసికామమును స్త్రీలను యిచ్చితి
వయ్యకాదనన్
మాకిటు 'ఆశ' జుట్టితిని మమ్ముల
ముంచితివయ్య మాధవా!

**20**

ఉ॥ తప్పుడు జీవితమ్ములతొ దంభము చూపుచు
గొప్ప వారికిన్
చెప్పులు మోయుచున్ బ్రతికి ఛీయని తిట్లను
మేయుకంటె తా
మప్పరమాత్మ గొల్చుటకు ఆలయమేగెడి
భక్తకోటికిన్
చెప్పులు చూచువారలయి జీవన యాత్రను
చేయ నష్టమే?



ఉ॥ ఉన్నది ఎల్ల నీవలన ఉండుట మానును
నీవుకాదనన్
ఉన్నది ఇట్లు ఉన్నదని ఊహలు చేయుటె
తోచినట్లుగా
ఉన్నది అట్లె ఉండుటకు ఊహలకందదు
హేతువో ప్రభూ
ఉన్నతులందు ఉన్నతుడ ఊహలకందవు
ఊపిరుండగా



ఉ॥ పుత్రుడు పుట్టలేదనుచు పొందుట కేడ్తురు
మానవాళి ఆ
పుత్రుడు కాడె శ్రేష్ఠుడని పూనుచు నేడ్తురు
నిద్ర వీడుచున్
పుత్రునికాస్తులిచ్చుటకు పోవరకేడ్తురు
బాగు కాని ఆ
పుత్రుడు పుట్టెనే అనుచు పోసమయంబున
ఏడ్తురో ప్రభూ!



ఉ॥ తిండికి లేక ఏడ్చు నెడ దీనుడు
చూచెను పొట్ట కోసమే
మెండుగ షడ్రుచుల్ కలుగమెక్కుట
చిక్కది కానివాన్కి, రా
కుండునె భీతి ఈ సుఖము పోయిన
నేమగు? వారికోసమే
'పండెను' శాస్త్రముల్ మనిషి బానిస
యై 'చెడె' సత్యమో ప్రభూ

ఉ॥ రంజిల మంత్రులున్ ఘనులు రాజులు
నేలిరి ఈవి జూపిరీ
'సంజన' ఒక్కడైన దనుజాంతక! లెక్కకు
యేడి జూడగా
నంజుడుకైనలేడు కద, నాణ్యత కల్గియు
కీర్తి వ్యర్థమో
అంజనశైలవాస నిను అయ్యని వేడిన
శాంతి కల్గదే?



ఉ॥ కాలము ఆగదయ్య విను కామిని కైవడి
ఆప శక్యమే
కాలుడు చెంతనే గలడు గ్రక్కున 'దారిని'
మార్చి మీరలా
లీలలు నేర్వ సాధ్యమవలీలని తల్చుట
మాని, నేడు, గో
పాలుని గోపికాచెలుని బాంధవు గొల్వరె
శాంతినొందగా



ఉ॥ పండరినాథుడై వెలసి బాంధవుడాయెను
భక్త కోటికిన్
అండయి రామచంద్రునిగ ఆయనె
భద్రగిరీశుడాయె, తా
నుండెను సత్యదేవుడయి ఒప్పుగ
అన్నవరంబు నందునన్
కొండలలోన నిల్చెనిటు గొప్పగు రీతిని
శ్రీనివాసుడై



చం॥ తలచితి నామనంబునను, ధన్యుని
జేయుము ఓ పరాత్పరా
నిలకడలేని యోచనలు నిగ్రహమన్నది
లేక జంపె, ఈ
తళుకులు కావు శాశ్వతము దాని
నెరింగియు మాయ కమ్మునే
మలినము సేయకయ్య మది మాధవు
గావవె జ్ఞానమీయవే

ఉ॥ బంగరు లేడికై పతిని బంపిన జానకి
లంకనేద్చె తాన్
బంగరు 'రాసి' కోరి హరి వైరిగమారెను
'సత్య' తండ్రి, ఆ
బంగరు కోసమే ఘనులు బానిస చేసిరి
అమ్మ భారతిన్
బంగరు పిచ్చితో జనులు వందలు
లంచము మేతురో ప్రభూ!

29

ఉ॥ కుక్కలు పిల్లులట్లుతము కొట్టుకు చత్తురు
భార్య భర్తయున్
నిక్కము యోచనన్ గనిన నీరజనాభ!
అహంబు చేతనే
తక్కువ చేసి పల్కుదురు తప్పదియైనను,
యెంచిచూడగా
తక్కిన జన్మలందు ఇదె దారిన బోయిన
జంతువుల్ ప్రభూ!

30

ఉ॥ నేరము చేయు యోచనలు నీల్గక
చేయును మానవాళి ఆ
నేరము చేసి శిక్షపడి నిందలు చేతురు
తాళలేక, ఓ
నీరజనాభ! నిక్కముగ పాపము
ఊబి, చిక్కి రా
నేరరు బైట, ఈ విధిని నీచపు జన్మల
క్రుంగజేతువే

31

చం॥ వదలక నీ పదంబు తను పండరినాథుగ
గొల్చె సక్కు, తాన్
కుదరగ ధ్యాస నీపయిన కుమ్మరి
మొల్లయు కావ్యమిచ్చెగా
చెదరని భక్తితో కృతులు చెప్పెను పాడుచు
అన్నమయ్య నే
బదులుగ నీకృపాధనము పద్యము
చెప్పెద శౌరి ఈతరిన్

32

ఉ॥ అందరు నాదు వారలని ఆ భ్రమనుందును
మానవాళి, వా
రందరికోసమై బ్రతికి అన్ని తెరంగుల
నీచులౌదురో
బృందవిహారి! నాపలుకు బాయక
సత్యము నీవె దిక్కుగా
ముందున నిల్చి కాచెదవు ముక్తుల
నందర జేతువో ప్రభూ!



ఉ॥ సీతను అగ్నిలో నిలిపి శీల పరీక్షను
చేసె రాముడం
చీ తరి భామలందరును హేయపు
కూతలు కూయెనేల? ఈ
నాతియె రాజ్యమేలు దశ నప్పిన
ఇంకొక వంద ఏళ్ళు, ఈ
సీతలు శంకతో అపుడు చెప్పరె
రాముల నిప్పు తాకగా



చం॥ కనులను పీకి ఇచ్చెనట కాన వసించెడి
బోయ తిన్నడున్
మనసున నిన్ను నిల్పుకొని మానక శ్రీతన
గూడుకట్టుచున్
తనునలుగంగ చచ్చెనట దారుణలీల
గజంబు సర్పమున్
చెనకొని పోరు సల్పతము చేరెను శంకర
దివ్యధామమున్



ఉ॥ ఎవ్వరు నీకు స్నేహితులు ఏయది ఇష్టము
ఓ దయానిధీ
ఎవ్వరు నీకు శత్రువులు ఏయదయిష్టము
ఏది యేహ్యమౌ
ఎవ్వరి మాట మీరకయె
ఎప్పుడునుందువౌ దీనినేర్చుతా
నెవ్వడు ముజ్జగాల, ఇటులూహల
దంపిన నూకలాభమే?

ఉ॥ స్తన్యము నీయవచ్చినను చచ్చెను పూతన
నీదులీల తా
స్తన్యమునిచ్చి ప్రాణముగ సాకిన నేమయె
ఆ యశోదకున్
స్తన్యమునీయనైతినని తా చెరసాలను
దేవకేడ్చెగా
స్తన్యమునిచ్చు తల్లులను చంపుట
నేర్చితిమయ్య నీవలెన్



ఉ॥ అన్నిమతాల సారమొకటంచు నెరుంగరె
మంచి చేయరే
ఉన్నది విశ్వరూపుడొకడూహలకందని
తండ్రియాతడో
ఉన్నతులార! చెప్పెడిది ఒప్పని నమ్మరె
మంచి పెంచరే
ఎన్నియొ జన్మలెత్తనిది ఏనునెరింగితి
స్వామి గొల్వరే



చం॥ కదలని చెట్టు నున్నదియు గౌరవ
నీయుడు ఆదిదేవుడే
కదిలియు జ్ఞానమే ఎరుక కల్గని
జంతువు నున్న దాయనే
కదలుచు మంచి చెడ్డలను గాంచు
నరుండును ఆయనే కదా
కదలని రెప్పలుండు దివిగాంచిన
దేవతలెల్ల స్వామియే



ఉ॥ ఎన్నటివాడొ మానవుడు ఇంకను
నేర్వడు నీవిధానమున్
ఎన్నను స్వచ్ఛ శీలికిని ఇత్తువు నెన్నియొ
వేదనల్ ప్రభూ!
ఎన్నడు నిన్ను చూడనను హీనుని దుష్టున
కిత్తువే సిరుల్
ఎన్నను గాని, నీపదము నెన్నితి
రక్షవు స్వామి నీవెగా

ఉ॥ నాదని బల్కి బాలునిగ నమ్మును అన్నియు
నాకు నాకనున్

నాదిర ఈ పడంతుకని నల్గును కౌగిట
నాది నాదనున్

నాదను ప్రాణముల్, సిరులు నందను
లందరు నావినావనున్

నాదనిలేదు యేదనుచు నమ్మిక కల్గిన
నాడెముక్తుడౌ



చం॥ నిజమతి నిష్ఠురంబగును నిందలు జేతురు
నిన్న అందరున్

భజనతొ పబ్బమున్ గడిపి భ్రాంతిని
ముంచెదరర్థులయ్యరో

అజునకునైన కాదు అది అల్పులెరుంగుట
సాధ్యమౌనె, ఈ

నిజము నెరింగి మాకు గతినీవని నమ్మిన
మాకెలాభమౌ



ఉ॥ వీగుచు నీదయన్ కలుగ వేదరు ధూర్తులు
వెఱ్రివారలై

పోగల కాలమొచ్చెనని వూహకునందక
నాశమౌదురో

ఆగమ వేద్యుడా! అవని కాదియు అంతము
భర్తనీవయా

సాగిల మ్రొక్కెదన్ బ్రతుకు సాగర మీదగ
బ్రోవుమీయెడన్



చం॥ చిటపటలాడు ఉప్పెపుడు చేరిన నిప్పును
ఆ విదంబుగా

చిటచిటలాడునీ నరుడు చిక్కిన గిట్టని
వారిమధ్య తాన్

మటమటపెట్టుచున్ ముఖము మాటలు
మానెదరేల న్యాయమా

కటకట ఎంతవెఱ్రియిది కాటికి చేరిన
నందరొక్కటే

ఉ॥ రక్కసి వంటి కామమిది రావణు
గూల్చెను లంకగాల్చెరా
నిక్కము చెప్పుమాటయిది నేటికి నైనను
మిత్రులందరున్
చక్కగ సావధానముగ సాదరమొప్పగ
నాలకించరే
చిక్కడి క్రుంగనేలనయ శ్రీపతి
నమ్ముడు సేవచేయరే



ఉ॥ జీవిత మందు సంధ్యయిది చింతలు
వంతలు ఏలనో ప్రభూ
ఏవిధి చూచినా వగువ నేటికి మంచినె
నమ్మినానుగా
సేవను నీకు చేయుటకు సిద్ధము ఓ ప్రభు
చేవ చచ్చినన్
నీవిక నన్ను కాదనిన నీదిర పుణ్యము
దాచుకోవయా



ఉ॥ నూతినిబడ్డ కప్పవలె నోటికె
నాపని యట్లునుంటి నా
చేతికి శక్తి పోయినను చింత
అదేటికి నీదయుండగా
నాతలనున్న మేధ యది నాణ్యత
నున్నది వ్రాయ నీపయిన్
శ్రీతరుణీవిలాస తిరుశేష
మహీధరనాధ నాయకా!



## అంకితం

కం॥ గణనాధుడవై ఆపుము
గణములు విఘ్నములు సలిపి కలవర పరచన్
గణనతొ అంకిత మిదిగాను
గణగణవాయింతు గంట గణపతిదేవా!

## మంగళం

ఉ॥ మంగళమంచు కొల్చెదను మాగణనాధుని,
మాన్యునీయెడన్
మంగళమంచు వేడెదను మాత సరస్వతి
నాల్కనుండగా
మంగళమంచు పల్కెదను మంగళ దాయిని
అమ్మ లక్ష్మికిన్
మంగళమయ్య ఎల్లపుడు మమ్ములనేలెడి
వేంకటేశ్వరా!